కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
బసంతకుసుమాకర రస
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధ
మైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
18/1, & 19, లోయర్ చిత్పూర్ రోడ్డు,
కలకత్తా - 1

Regd. No M 1118

సంపుటం 46 సంచిక 142

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

3/9831

మంగళవారం 18-8-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

RESEARCH CHEMICAL LABORATORIES MADRAS-4 BANGALORE-3
ఐరిస్
సిరాలు
ఫౌన్ పెన్
కలములకు
వాడ
మంచివి.
తయారీ కెమికల్ లేబొరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు

కేరళలో రాష్ట్రపతి పాలన ఆమోదించాలని లోక్‌సభకు తీర్మానం

అందరి అభిమతానుసారమే కేంద్రం జోక్యం పెట్టుకున్నదని పంత్ సమర్థన

గవర్నర్ నివేదిక సారాంశం వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17: కేరళ పరిపాలనను స్వాయత్తం చేసుకుంటూ జూలై 31 న రాష్ట్రపతి జారీచేసిన ప్రఖ్యాపనాన్ని ఆమోదించవలసిందిగా లోక్‌సభకు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, కేరళలో కేంద్రం జోక్యాన్ని ఆయన గట్టిగా సమర్థించారు.

కేరళలో ఏర్పడిన పరిస్థితులనుబట్టి మిగతాదంగాను రెట్లా ఉన్నా, ప్రజాభిప్రాయం మామూలుస్థాయికి వచ్చేట్లు చేయడంకోసం, కేంద్రం జోక్యం కల్పించుకోవడం విధాయకం అని పంత్ స్పష్టంచేశారు. పైగా కేంద్రం జోక్యం కల్పించుకొన్నప్పుడుయంలో, అట్లా జోక్యంపెట్టుకోవడం అవసరమనే అందరూ భావించారు

రాష్ట్రపతి ప్రఖ్యాపనంపై లోక్‌సభ నేడు చర్చ ప్రారంభించింది.

తొలుతగా దేశీయాంగమంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్, కేరళ గవర్నరు రాష్ట్రపతికి పంపిన నివేదిక 'సంగ్రహాన్ని' సభ్యులకు అందచేస్తామని ప్రకటించారు.

ప్రఖ్యాపనాన్ని సభముందు ప్రవేశపెట్టి చర్చించడం సభాపతి, మరుసటి సభ్యులా పెల్లడించిన కోరిక మేరకు ఈ పని చేస్తున్నామన్నారు.

అంతట లోకసభలో కమ్యూనిస్టు సభ్యులు లేచి, తాము కోరింది గవర్నరు నివేదికను పూర్తిగా సభముందు ప్రవేశపెట్టవలసిందే, ఈ 'సంగ్రహీకరణం' నిష్పక్షపాతంగా వుంటుందనే నమ్మకం మేమున్నదని అన్నారు.

ప్రజాహితం దృష్ట్యా రహస్యమని భావించిన భాగాలను మాత్రమే మినహాయిస్తున్నారనీ, సభ్యులు అది అర్థం లేదనేట్లయితే బలవంతంగా తెచ్చి ముందు పెట్టరనీ శ్రీ పంత్ అన్నారు.

తర్వాత శ్రీ కైలాశ్ సింగ్ నివేదిక సంగ్రహాన్ని సభ్యులకు అందజేసేటట్లయితే, దానిని పరిశీలించేందుకు తమకు కాలాలనీ, కమల దేశీయాంగ మంత్రి ప్రకటనం పూర్తి అయి, ప్రతులు సభ్యులకు అందినమీదట ఒక గంటసేపు సభను వాయిదా వేయటం అవసరమని తమ అభిప్రాయమని అన్నారు.

సభాపతి ఈ మూడవకు అంగీకరించిన ధోరణిలో దేశీయాంగ మంత్రిని మాట్లాడమన్నారు.

తీర్మానంలో లోపం

శ్రీ పంత్ మాట్లాడటం ప్రారంభించి ప్రారంభించకముందే శ్రీ త్రిదిప్ కుమార్ చౌధరి, (రి. పా పా) ఒక విషయం సభవారి దృష్టికి తీసుకురావలసి (4 వ పేజీ చూడుడు)

పాండిచ్చేరి ఎన్నికల ఫలితాలు

ఇప్పటికి 5 స్థానాలను కాంగ్రెస్ గెల్చు

పాండిచ్చేరి, ఆగస్టు 17: పాండిచ్చేరి శాసనసభకు జరిగిన ఎన్నికల సందర్భంలో ఇవాళ ఉదయంవరకు వెల్లడైన ఫలితాలు ప్రారంభమైనవి.

ఇప్పటివరకు మొత్తం 18 స్థానాలలోనూ పదిమంది కాంగ్రెసు, ఏడుగురు కమ్యూనిస్టులు గెల్చినట్లు తెలుస్తున్నారు.

ముత్యాలపేట, పాండిచ్చేరి కాశ్మీరు తమిళనాడు, కరైకల్ పార్లమెంటు నియోజకవర్గాలలో కాంగ్రెస్ నెగ్గింది.

మరిచిపట్టు, కారైకల్, అరియాంకుప్పం నియోజకవర్గాలలో లిబరల్ ఫ్రంట్ (కమ్యూనిస్టులు) నెగ్గింది.

ఓలవల నియోజకవర్గంలో లిబరల్ ఫ్రంట్ గెల్చింది.

ముదలియార్‌పేట నియోజకవర్గంలో, నెల్లితోపు, అరియాంకుప్పం నియోజకవర్గాలలో లిబరల్ ఫ్రంట్ కమ్యూనిస్టులు గెలిచారు.

ముదలియార్‌పేట నియోజకవర్గంలో పాండిచ్చేరి కాశ్మీరు కాంగ్రెసు మాజీ కార్యదర్శి ఎడ్వర్డ్ సూబర్డ్ ఓడి, రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి గెలిచాడు

ముఖ్యమంత్రి 4077 ఓట్లు సాధించాడు ఇంతవరకు ఇన్ని ఓట్లు ఎవరికీ రాలేదు.

కరైకల్ నియోజకవర్గంలో శ్రీ సుబ్బయ్య భార్య పోటీ కాంగ్రెస్ నెగ్గింది ద్రవిడ మున్నేత్ర కళగం ఈ 18 నియోజకవర్గాలలోనూ ఓడిపోయింది.

మాహేలో

మాహే నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచింది

యనాం నియోజకవర్గంలో పి ఎస్ పి నెగ్గింది

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ స్వాతంత్ర్యోత్సవం రోజున నిజాంపేటలో సైనికాధికారులతో సైనికాధికారులతో స్వీకరించారు.

బెంగాల్‌లో వామపక్ష నాయకుల అరెస్టు

నేరనిరోధక చట్టంక్రింద చర్య: ఇళ్లూ, పార్టీ కార్యాలయాల సోదా

కలకత్తా, ఆగస్టు 17: కలకత్తా నగరంలోనూ, జిల్లాలలోనూ ఈ ఉదయం 80 మంది వామపక్ష నాయకులను పోలీసులు అరెస్టుచేశారు. వీరిలో ఐదుగురు శాసనసభ్యులుకూడా వున్నారు.

నేరనిరోధక చట్టంక్రింద ఈ అరెస్టులు జరిగాయి.

అరెస్టయిన వారిలో శాసనసభ్యులు నిరుపమ్ సేన్ (కమ్యూనిస్టు), గణేశ్ ఘోష్ (కమ్యూనిస్టు), నిరంజన్ సేన్‌గుప్త (కమ్యూ), జతిన్ చక్రవర్తి (ఆర్. ఎస్ పి), సుబోధ్ బెనర్జీ (సోషలిస్టు యూనిటీ సెంటర్).

ఈ అరెస్టులు చేయటానికి ముందు పోలీసులు అయానాయకుల ఇళ్లనూ, వారిపార్టీ కార్యాలయాలనూ సోదాచేశారు. ఈ సోదాలు తెల్లవారుజామున 3 గంటల తర్వాత ప్రారంభమైనాయి

తొలి వార్తలనుబట్టి అరెస్టు అయిన వారంతా ధరలపెరుగుదల, కరువువిరోధ సమితి సభ్యులనీ, తెలిసింది

ధరల పెరుగుదల, కరువు విరోధ సమితిలో ప్రజాసోషలిస్టుపార్టీ తప్ప మిగతా వామపక్షాలన్నీ వున్నాయి.

కల్పిత బెంగాల్ ప్రభుత్వ ఆదేశ నిధానంపట్ల నిరసనగా ఆగస్టు 20-న రాష్ట్ర బంద్ జరుగనున్నట్లు ఈ సమితి గత వారం ప్రారంభంలో ప్రకటించి వుంది. దానిమీదట గత శనివారంనాడు ముఖ్యమంత్రి డా॥ బి. సి రాయ్, శాసనాన్ని ఉల్లంఘించేవారు తప్పకుండా పాఠాలను అనుభవించవలసి వుంటుందనీ, మూక హత్యలు కాపాడుతామనీ హామీ ఇచ్చారు. రాష్ట్రమంత్రులు ఇంట్లో ముందు ప్రదర్శనలు జరుపుతారు. ఆహారధాన్యాల నిల్వలను స్వాధీనంచేసుకొని జనానికి పంచిపెడతారు. ఈ కార్యక్రమం ప్రారంభించటానికి ముందు మూడురోజులపాటు సభలూ, సమావేశాలు జరపాలనీ, రాష్ట్రమంత్రులలో పెద్దలైన ముగ్గురు ఇండ్లముందు ప్రదర్శనలు జరపాలనీ నిర్ణయించుకొన్నారు.

మూట నిజమని ఈ ఉద్యమం కాయసేలు పట్టుదలకి పూనుకొన్నారు.

జారీ కార్యక్రమం ప్రకారం, సమితి కలకత్తా నగరంలోనూ, జిల్లాలలోనూ, వివిధ న్యాయస్థానాలలో కాపలాలు వుంచేశారు. రాష్ట్రమంత్రులు ఇండ్లముందు ప్రదర్శనలు జరుపుతారు.

ఆహారధాన్యాల నిల్వలను స్వాధీనంచేసుకొని జనానికి పంచిపెడతారు. ఈ కార్యక్రమం ప్రారంభించటానికి ముందు మూడురోజులపాటు సభలూ సమావేశాలు జరపాలనీ, రాష్ట్రమంత్రులలో పెద్దలైన ముగ్గురు ఇండ్లముందు ప్రదర్శనలు జరపాలనీ నిర్ణయించుకొన్నారు.

సమితికి భారత ప్రతినిధివర్గం

నాయకుడుగా తిరిగి కృష్ణమీనన్ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 16: కరువు నివారణలో జరుగనున్న సమితి సమావేశానికి భారత ప్రతినిధివర్గం నాయకుడుగా తిరిగి శ్రీ కృష్ణమీనన్ నియమితులయ్యారు.

ఇందులో శ్రీ ఆర్. వెంకటరామన్, శ్రీ జి. ఎస్. పాఠక్, కె. ఎస్. షా, శ్రీ మోహన్ సింహ్ మెహతాలు ప్రతినిధులు. కార్యాచరణ ప్రతినిధులుగా హరీశ్వర్ దయాళ్, శ్రీ గోపాలయ్యన్, శ్రీ ఎం. గోవిందరెడ్డి, శ్రీ జగన్నాథ రావు, శ్రీ కె. ఎస్. ఆచార్కర్‌లు పనిచేస్తారు. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కె పటరాజన్.

సలహాదారులు: శ్రీయుతులు కె. ఎల్. మోనీ, ఎం. ఎ వల్లోడి, ఎ. కె మెత్రా ఎం. రమ్ గోత్రి, ఆర్. పి ఆర్కాట్.

ప్రజాసంబంధోద్యోగిగా శ్రీ కె. టి. టాండన్ పనిచేస్తారు.

కూలీలమీదుగా లారీ పోయి మంగ్గురిమృతి

ఇంకో 6 గురికి గాయాలు

బరోడా, ఆగస్టు 16 ఇక్కడికి సుమారు 25 మైళ్లదూరంలో ఉన్న బనియారీ అనే గ్రామంవద్ద రోడ్డుపక్క పొలంపని వారు, రోడ్డుప్రక్కన విశ్రాంతి తీసుకుంటూ ఉండగా, లారీ ఒకటి వారిమీదుగాపోయి ముగ్గురు స్త్రీలు అక్కడికక్కడ మరణించారు. ఇంకో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన, బరోడా-పావ్‌గడ్ రోడ్డు ప్రక్కన విశ్రమ్ధ్యాహ్నం జరిగినట్లు బరోడా పోలీసులద్వారా తెలుస్తున్నది.

పోలీసులు బరోడానుంచి వస్తున్న ఈ లారీ డ్రైవరును అరెస్టుచేశారు.

ఆంధ్రకు ఆహారమండలం; సెప్టెంబరులో పరిశీలన

లోకసభలో ఆహారమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17: ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక ఆహారమండలంగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను గూర్చి రేపు సెప్టెంబరులో జరిగే కేంద్ర ఆహారమంత్రి శ్రీ అతుల్ ప్రసాద్ కైసే సమావేశంలో లోక్‌సభలో తెలియజేశారు.

శ్రీ కామారెడ్డి వేసిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఇంకా ఇట్లా అన్నారు. ఆంధ్ర ప్రభుత్వం తమ రాష్ట్రాన్ని వేరే మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. కాని ఈ ప్రతిపాదనలతోపాటుగా మన్నూదనలను, సమర్పణలనుకూడా పెట్టారు. ఇప్పుడు వాటిని ఇక్కడ జరుపుటపెట్టడం జరగాలి తేలుతుంది. సెప్టెంబరు నెలలో అన్ని విషయాలను గూర్చిన్నీ పరిశీలన జరుగుతుంది."

శ్రీ కామారెడ్డి ప్రశ్నలో కంట్రోలు ధరకే కనీసం టన్నుల ఆహారధాన్యాలను కేంద్రానికి ఆంధ్రరాష్ట్రప్రభుత్వం సరఫరా చేయడానికి ఒప్పుకున్నట్లు, అట్లా చేస్తామని పోయా ఇచ్చినట్లుంది ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక మండలంగా ఏర్పాటుచేసి, ఇట్లా సరుకు పట్టుకొయ్యడానికి తమకు ఏమీ అభ్యంతరం లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నమాట నిజమేనా అనిగూడా శ్రీ రెడ్డి అడిగారు. ఆ ప్రతిపాదన, అనూహ్యమ, నిజమైతే, కాబినిగూర్చి కేంద్రం ఏమి అనుకుంటోంది అని గూడా ఆయన ప్రశ్నించారు ఈ ప్రశ్నలకు మంత్రి శ్రీ కైసే సమాధానం ఇచ్చారు.

కేరళకు ఆంధ్రబియ్యం

ఆంధ్రమంచి కేరళకు ధాన్యం సరఫరాను గురించి కేరళ ప్రభుత్వం అభ్యర్థనను గురించి ఏమిచేస్తున్నారు అని శ్రీ జి వి మావలంకర్ ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు ఉప ఆహారమంత్రి శ్రీ ఎం ఎం థామస్ సమాధానం చెప్పారు ఆయన ఇట్లా అన్నారు కేరళ ప్రభుత్వాన్ని ఆంధ్రలో బియ్యాన్ని కొనుక్కోవలసిందిగా, కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఆంధ్ర నుంచి కేరళకు పోయే బియ్యానికి ఎటువంటి ఆటంకమూ కల్గించబడ్డది అక్కడ పనిచేస్తున్న కేంద్ర పౌరసరఫరాల ఉద్యోగులకు ఆదేశాలనూడా పంపాయి అదికాక కేరళ ప్రభుత్వం కొన్న బియ్యాన్ని కేంద్రం మిల్లుల దగ్గరనుంచి తీసుకోవడం లేదు ఒక సందర్భంలో కేరళ ప్రభుత్వం ఇక ఆంధ్రలో బియ్యం కొనడం మాత్రం కాదనగా, అప్పుడు కేంద్రం తన నిల్వల్లోంచి, కాకినాడ బియ్యాన్ని విడుదల చేసింది"

ఆహారపండలాల సరిహద్దులు సవరావు

శ్రీరాంసుభాగ్ సింగ్ ప్రభృతులు లేవనెత్తిన కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ శ్రీ థామస్ గూడా ఆహారమండలాల పంగతినిగూర్చి కొన్ని మాటలు చెప్పారు. ప్రస్తుతం వున్న ఆహారమండలాల సరిహద్దులలో కొద్ది మార్పులు చేయాలని పంజాబు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాలు, బొంబాయి ప్రభుత్వాలు కోరుతున్నాయని, అయితే కేరళకాన్ని కోరి తమ ఇంతవరకు అటువంటి కోర్కెలను మన్నించలేకుండా వున్నామని ఆయన తెలియజేశారు.

ఆహార మంత్రి శ్రీ కైసే కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, పంజాబ్ ప్రభుత్వం తమ రాష్ట్రానికి ప్రత్యేక ఆహార మండలం ఏర్పాటు చెయ్యాలనీ, ఇప్పటి మండలంలో చేరకున్న ఢిల్లీని తీసుకోవాలనీ కోరిందని చెప్పారు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తమ రాష్ట్రాన్ని ఒక ప్రత్యేక మండలంగా ఏర్పాటు చెయ్యాలని కోరుతూ వస్తోందనీ, ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు ప్రస్తుతం ఉన్న మండలాలలో రాష్ట్రాలకు ప్రత్యేక ఆహార మండలాలు ఏర్పాటు చెయ్యాలని కోరాయనీ ఆయన వివరించారు తరువాత, మిగతా రాష్ట్రాల అవసరాల దృష్ట్యా ఈ మూడవకు సన్నిహితమైనదేనా అనిపించే అవకాశం లేదని వివరించారు.

శ్రీయుతులు కెలు తమ్రత్ కిరణ్ అనుబంధప్రశ్నకు సమాధానంగా, రాష్ట్రాలు తమంతట తామే ఆహార ధాన్యాల వ్యాపారం చేసుకోవాలనికి కేంద్ర ప్రభుత్వం అనుమతించదనీ, ఏ రాష్ట్రంలో మిగులు ధాన్యముంటున్నా కేంద్ర ప్రభుత్వమే కొంటుందనీ శ్రీ కైసే చెప్పారు.

రాష్ట్రపతి ప్రఖ్యాపనంపై లోకసభ నేడు చర్చ ప్రారంభించింది.

తొల్దాత దేశీయాంగమంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్, కేరళ గవర్నరు రాష్ట్రపతికి పంపిన నివేదిక 'సంగ్రహాన్ని' సభ్యులకు అందచేస్తామని ప్రకటించారు.

ప్రఖ్యాపనాన్ని సభముందు ప్రవేశపెట్టి చర్చించడం సభాపతి, మరుసటి సభ్యులా పెల్లడించిన కోరిక మేరకు ఈ పని చేస్తున్నామన్నారు.

అంతట లోకసభలో కమ్యూనిస్టు సభ్యులు లేచి, తాము కోరింది గవర్నరు నివేదికను పూర్తిగా సభముందు ప్రవేశపెట్టవలసిందే, ఈ 'సంగ్రహీకరణం' నిష్పక్షపాతంగా వుంటుందనే నమ్మకం మేమున్నదని అన్నారు.

ప్రజాహితం దృష్ట్యా రహస్యమని భావించిన భాగాలను మాత్రమే మినహాయిస్తున్నారనీ, సభ్యులు అది అర్థం లేదనేట్లయితే బలవంతంగా తెచ్చి ముందు పెట్టరనీ శ్రీ పంత్ అన్నారు

తర్వాత శ్రీ కైలాశ్ సింగ్ నివేదిక సంగ్రహాన్ని సభ్యులకు అందజేసేటట్లయితే, దానిని పరిశీలించేందుకు తమకు కాలాలనీ, కమల దేశీయాంగ మంత్రి ప్రకటనం పూర్తి అయి, ప్రతులు సభ్యులకు అందినమీదట ఒక గంటసేపు సభను వాయిదా వేయటం అవసరమని తమ అభిప్రాయమని అన్నారు.

సభాపతి ఈ మూడవకు అంగీకరించిన ధోరణిలో దేశీయాంగ మంత్రిని మాట్లాడమన్నారు.

తీర్మానంలో లోపం

శ్రీ పంత్ మాట్లాడటం ప్రారంభించి ప్రారంభించకముందే శ్రీ త్రిదిప్ కుమార్ చౌధరి, (రి. పా పా) ఒక విషయం సభవారి దృష్టికి తీసుకురావలసి (4 వ పేజీ చూడుడు)

కేరళలో ఎన్నికలు తప్ప మార్గాంతరం లేదు

రాష్ట్రపతికి గవర్నర్ నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 17 • కేరళలో ఏర్పడ్డ విషమపరిస్థితిని పర్యవసానాలు చేయడానికి రాష్ట్రపతి పరిపాలనమ్ తీసుకున్నాక ఎన్నికలు జరపడమొక్కటే మార్గం లేదని కేరళ గవర్నరు రాష్ట్రపతికి పంపిన తన నివేదికలో పేర్కొంటారు

గవర్నరు నివేదిక పంపిన పరిపాలనను దేశీయాంగమంత్రి పండితపంత్ లోక్‌సభముందు వుంచారు

రాజ్యాంగంలో 356 అధికరణాను సారం కేరళలో రాష్ట్రపతి పాలనం ఏర్పాటుకావాలని గవర్నరు ఇందులో వ్రాశారు

ఈ పంక్తి పాలనాన్ని కేరళ గవర్నరే స్వయంగా తయారుచేసినట్లు పండితపంత్ వెల్లడిచేశారు.

పరిపాలనపంత్ ప్రసంగం తర్వాత సభ ఒకగంటపాటు వాయిదా పడింది సభ్యులు ఈ నివేదికను పరిశీలించడానికి వీలుగా ఈ అవకాశం కల్పించబడింది.

జీవు సమాదంలో నౌకాదళోద్యోగి మృతి

కోర్లాన్, ఆగస్టు 16: భారత నౌకాదళానికి చెందిన లెఫ్టినెంట్ కమాండర్ మూర్తి, కెప్టెన్ ఇంద్రజీత్ సింగ్ లు, ప్రయాణం చేస్తున్న తీరుకాలు, ఎదురుగా వస్తున్న రాష్ట్ర రవాణాశాఖ బస్సుతో గుద్దుకొని తలక్రిందులై పడ్డారు. మూర్తి మరణించాడనీ, కెప్టెన్ ఇంద్రజీత్ సింగ్ తీవ్రంగా గాయపడ్డాడనీ అధికారి తెలిపింది. అస్సాం ట్రంకురోడ్డు మీద ఇక్కడికి 26 మైళ్లదూరంలో ఈ ప్రమాదం సంభవించింది

కెప్టెన్ సింగ్ ప్రత్యేక చికిత్స చేసిన సైనిక ఆస్పత్రిలో అప్పగించారు.

స్వాతంత్ర్య వార్షికోత్సవం రోజున కాబుల్‌లో ప్రధాని నెహ్రూ జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న దృశ్యం.

ప్రతిదానికీ ప్రభుత్వంపై ఆధారపడడం తగదు

స్వయంకృషి అవసరమని ప్రజలకు రాష్ట్రపతి హితవు

హైదరాబాదు, ఆగస్టు 16: ప్రజలు ప్రభుత్వాలమీద ఆధారపడకుండా తమ సమస్యలను తామే పరిష్కరించుకుంటూ వుండాలని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడు ద్వితీయ ఆంధ్ర సర్వోదయ సమ్మేళనాన్ని ప్రారంభించేస్తూ అన్నారు.

ఈ సమ్మేళనం పాధు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది. తమ అధ్యక్షోపన్యాసంలో పాధు సుబ్రహ్మణ్యం ఇట్లా అన్నారు రాష్ట్రాలంతటా సర్వోదయ ధర్మాన్ని అమలుపరచకుండా, రామరాజ్యాన్ని స్థాపించడం అసాధ్యం; అటి శాసనాలతో ఇదిజరగదు. ఇందుకు ప్రజల అండ, బలం గూడా కావాలి అంటే సర్వోదయరాజ్యం ఏర్పడితేనే గాని సమాజం చిన్నాంగా పెట్టుకున్న పూర్ణకుంభం అర్థం అనులు జరిగినట్లు కాదు"

"ఈ సమావేశం జయప్రదం కావాలని కోరుతూ, శ్రీ నెహ్రూ, పండిత పంత్, శ్రీ మొరార్జీ దేశాయ్‌లు పంపిన సందేశాలు పంపించారు.

తమ ప్రారంభోపన్యాసంలో రాష్ట్రపతి ఇంకా ఇట్లా అన్నారు "స్వాతంత్ర్యం వచ్చి పదేళ్ళతర్వాతనుంచీ ప్రజలు ప్రభుత్వంమీద ఆధారపడటం పెరుగుతున్నారు స్వతంత్రం రాగానే, తమపని తీరిపోయిందని చాలామంది ప్రముఖ కార్యకర్తలుగూడా భావిస్తూవచ్చారు కాని ప్రజలకష్టాలు పరిష్కారం నియోజనం చేస్తేనే గాని మన సమస్యలేమీ తీరవు పైగా, బలాన్ని, పిజస్సును కోల్పోతారు

"దేశం బహు సమస్యలనుఎదుర్కొంటున్నది. ఆ సమస్యలను తీరిస్తేనే, మన స్వాతంత్ర్యం నిలుస్తుంది. అందుకోసం ప్రభుత్వం చేయవలసిందేదో చేస్తోంది ఇక ప్రజలే తాము చేయవలసింది చేసుకుంటూ వుండాలి నిజానికి బ్రిటిషు వారి హయాములో ప్రజలు అట్లా చాలా పనులు స్వతంత్రంగా చేసుకుంటూ వుండేవాళ్ళు ముద్రణనిషేధం, జేలిక్ విద్య మొదలయినవి ఇట్లా కే అమలుజరుగుతూ వచ్చాయి. అయితే అప్పుడు గాంధీగారి నాయకత్వం దేశానికి వుండేది.

"ఇప్పుడు మనం స్వంత కాళ్ళమీద నిలబడలేక పోతున్నాము. ప్రతిదానికి ప్రభుత్వం మీద ఆధారపడుతున్నాము. పూర్వం ప్రజలు తామే చేసుకుంటూ వున్న పనులు ఇప్పుడు ప్రభుత్వం చేయవలసి వస్తోంది. ప్రభుత్వాన్ని ప్రజలు అట్లా చేయమంటున్నారు

"మా చిన్నప్పుడు పల్లెల్లో పాఠశాలలు వుండేవి కావు డాక్టర్లు వుండేవారు కాదు ఏ రోగవచ్చినా, తమ పిల్లలకు దగ్గు చెప్పేందుకానికి ఒక పంతులును పెట్టి, అంతా అవసరాలు దగ్గరే దగ్గుపుంటూ వుండేవాళ్ళు

"రైతులు గూడా తమ పొలాలకు (4 వ పేజీ చూడుడు)

సమ్మేళనం

కూలీలకు ఆదాయపన్ను

కలకత్తా, ఆగస్టు 16: కలకత్తా నగరంలోని కూలీలకు ఆదాయపన్ను విధించడం ఆలోచనలో వున్నట్లు ఆదాయపన్ను కమిషనర్ శ్రీ ఎస్ కె మిత్ర తెలిపారు.

హైదరాబాదులో వ్యాధినిరోధక మందులసంస్థ నూతన భవనం

రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 17: ఈ నగరంలోని వ్యాధి నిరోధకమందుల సంస్థ నూతన భవనానికి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సంస్థను రాష్ట్రప్రభుత్వం, గిండీలోని "కింగ్స్ ఇన్‌స్టిట్యూట్," బొంబాయిలోని "హాఫ్‌కిన్ ఇన్‌స్టిట్యూట్" సంస్థలలో అభివృద్ధి పరుస్తోంది

నూతన భవన ప్రారంభోత్సవసభకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

రాష్ట్రపతి తమ ఉపన్యాసంలో ఇలాంటి సంస్థల ప్రాముఖ్యాన్ని తెల్పారు. ఈ బాధ్యత వైద్యులు తమకు తాముగా నిర్ణయం చేయక ఇలాంటి సంస్థల సహాయం కోరుతున్నారనీ, అంగుళాల విటిని ఏర్పాటుచేయటం అవసరమనీ చెప్పారు ఈ సంస్థలు లేకపోతే వైద్య పరిశోధనలు సమస్యగా ఉన్నట్లు కాదని డా॥ ప్రసాద్ వివరించారు.



భారతదేశ నవ్యస్వరూపం దుర్గాపూర్‌లో దృగ్గోచరమవుతుంది. అది భారత బ్రిటన్ దేశాల భాగస్వామ్య ఫలితం

బ్రిటన్‌లో అత్యంత ప్రఖ్యాతిగాంచిన అనేక ఇంజనీరింగ్ కంపెనీలు, దాదాపు 30 వేల భారతీయ స్త్రీ పురుషులు దుర్గాపూర్ (కలకత్తాకు 120 మైళ్ల దూరంలో కలదు) లో బ్రహ్మాండమైన ఉక్కు కర్మాగారాన్ని వెలకెట్టడానికి ప్రతిరోజూ పనిచేస్తున్నారు. 1961 లో ఈ కర్మాగారం నిర్మాణం పూర్తి అయినవుడు 10 లక్షల దుంప ఇనుమును, ఉక్కును ఇది ఉత్పత్తిచేయగలదు కాగా, భారతదేశంలోని కొత్త పరిశ్రమలకు అవసరం కాగల ఇనుము, ఉక్కు ఇక్కడ లభించగలదు. పరోక్షంగా ఈ కర్మాగారంలోగాని, లేదా ఇక్కడ ఉత్పత్తికాగల ఇనుము, ఉక్కులను వినియోగించే ఇతర పరిశ్రమలలోగాని వేలాది మందికి ఉద్యోగాలు లభించగలవు ప్రతి భారతీయుని జీవితాన్ని అది సౌఖ్యవంతం చేయగలదు.

ఇస్కాన్

ఇండియా స్టీల్‌వర్క్స్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

జమిషెడ్‌పూర్ కాంపెనీలు కంపెనీ లిమిటెడ్ టాటా కైల్సన్ & కంపెనీ, లిమిటెడ్ టైటన్ వాగన్స్ లిమిటెడ్ టి కెల్సన్ స్టీల్ ఓవర్ ఇంజనీరింగ్ కార్పొ. లిమిటెడ్ బ్రిడ్జ్ కన్‌స్ట్రక్షన్-టాటా కంపెనీ లిమిటెడ్ టి ఇంగ్లిష్ ఎలక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్ టి జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్ పెట్రోకెమికల్-మెక్కర్స్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ జనరల్ & కంపెనీ లిమిటెడ్. క్లిక్‌నాండ్ బ్రిడ్జ్ & ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ అక్కర్‌లాండ్ (బ్రిడ్జ్ & ఇంజనీరింగ్) లిమిటెడ్ లోపస్ వర్క్స్ & జన్ లిమిటెడ్. టి సిమ్మన్‌డ్స్ కంపెనీ లిమిటెడ్ ఆర్మ్కో కేమికల్ గ్రూప్ (సైమన్స్ ఎడిసన్ గ్యాస్ లిమి. బర్మా ఆయిల్ కెమికల్ వర్క్స్ లిమి.)

భారతదేశంలో పనిచేస్తున్న బ్రిటన్ కంపెనీలు

ISCON-JA 7188

4 పర్ సెంట్

రాష్ట్ర ప్రభుత్వముల ఋణములు 1971

రాష్ట్రము పేరు	మొత్తము	మార్కెట్ ధర విలువ
1. ఆంధ్రప్రదేశ్	రు. 600 లక్షలు	రు. 99 50
2. అస్సాం	రు. 250 లక్షలు	రు. 99 00
3. బీహార్	రు. 300 లక్షలు	రు. 99.50
4. బొంబాయి	రు. 600 లక్షలు	రు. 100 00
5. మధ్యప్రదేశ్	రు. 300 లక్షలు	రు. 99 00
6. మద్రాసు	రు. 800 లక్షలు	రు. 99 50
7. మైసూరు	రు. 500 లక్షలు	రు. 99 50
8. ఒరిస్సా	రు. 350 లక్షలు	రు. 99 00
9. పంజాబ్	రు. 200 లక్షలు	రు. 99 00
10. రాజస్థాన్	రు. 350 లక్షలు	రు. 99 50
11. ఉత్తర ప్రదేశ్	రు. 800 లక్షలు	రు. 99 50
12. పశ్చిమబెంగాల్	రు. 700 లక్షలు	రు. 99 50
13. కేరళ	రు. 400 లక్షలు	రు. 99 00

ప్రకటించిన మొత్తమునకంటె పది పర్సెంటువరకు అదనముగా పరుగుల అయిన చందాలు నిల్వవుంచుకొను హక్కు రాష్ట్ర ప్రభుత్వములన్నియు రిజర్వు చేసికొని యున్నవి

పై ఋణములన్నియు 1971 ఆగస్టు 19 తేదీన పూర్తి మొత్తములకు చెల్లింపబడును.

ఈ ఋణములకు చందాలు తీసికొనుట 1959 ఆగస్టు 19 వ తేదీన ప్రారంభమై 1959 ఆగస్టు 25 వ తేదీనగాని లేక ఒక్కొక్క ఋణమునకు యించుమించుగా చందాలు వసూలైన వెంటనే నోటీసుతో నిమిత్తము లేకుండాగాని ముగింపబడును.

పై ఋణము లన్నియు 1959 ఆగస్టు 19 వ తేదీ నుండి వడ్డీ పొందగలవు

చందాలు రొఖ్ఖరూపములోగాని/చెక్కుగాగాని పై ఋణముల కన్నింటికి చెల్లింపవచ్చును

1959 మద్రాసు ప్రభుత్వ 8% ఋణము ఆ ప్రభుత్వ ఋణములకు పరిశీలనలో మొత్తములకు మార్పుకొనుటకు అంగీకరింపబడును. మార్పుదలకు యిచ్చబడిన 1959 మద్రాసు ప్రభుత్వ 8% ఋణపత్రములపై 1959 జూన్ 21 వ తేదీనుండి 1959 ఆగస్టు 18 వ తేదీ వరకు ఆ తేదీతో పాటు 4% వంతున వడ్డీ చెల్లింపబడును

పై ఋణములన్నింటికి దరఖాస్తులు, బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీలయందలి రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలో అందుకొనబడును

క్రింద వివరించిన ప్రకారము ఆయా రాష్ట్రములలోకూడా దరఖాస్తులు అంగీకరింపబడును

(1) బొంబాయి ఋణము విషయములో బొంబాయి నందలి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులోను
(2) ఆంధ్రప్రదేశ్, బీహార్, బొంబాయి, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కేరళ ఋణముల విషయములో ఆయా రాష్ట్రములలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోను.
(3) అస్సాం, పశ్చిమ బెంగాల్ ఋణముల విషయములో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను
(4) ఆంధ్రప్రదేశ్, బొంబాయి ఋణముల విషయములో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోను, ట్రెజరీ పే ఆఫీసులలోను.
(5) మైసూరు ఋణము విషయమై బెంగుళూరులో తప్ప యితరచోట్ల, బ్యాంక్ ఆఫ్ మైసూరు లిమిటెడ్ బ్రాంచీలలోను, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలోను, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లోను, గవర్నమెంటు కోషాగార ట్రెజరీలలోను.
(6) బొంబాయి ఋణము విషయములో, భావనగర్ నందలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్రియందును, మరియు బొంబాయి రాష్ట్రంలోని సౌరాష్ట్ర ప్రాంతములో నున్న పై బ్యాంకు బ్రాంచీలయందును దరఖాస్తులు తీసికొని, వానికి అతి సమీపములో గల రిజర్వుబ్యాంకు ఆఫీసులకు పంపుదురు.

కూపన్‌లు, దరఖాస్తు ఫారములు పైరిజర్వింగ్ ఆఫీసులలో దేనినుండి యైనను పొందవచ్చును.

పై ఋణములకు కోరినదానికంటె అదనముగా చందాలవచ్చినయెడల, బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు నందలి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలో దరఖాస్తులు దాఖలు చేసికొన్నవారికి, పూర్తిగా చెల్లింపబడని యితర రాష్ట్ర ఋణములకు తమ రొఖ్ఖ రిఫండులు మార్పుచేయుటకు వీలు కలిగింపబడును అట్లు చేయుటకు ముందువారు పై రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలో లభింపగల ప్రత్యేక అప్లికేషన్ ఫారముల కొరకు దరఖాస్తుచేసి తీసికొని, పూర్తి చేసి యిచ్చవలెను.

కంపెనీ మీటింగు

హిందూస్థాన్ ఇండియల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,

ఇరువది మూడవ వార్షిక సర్వసభ్య సమావేశము, హైదరాబాదులో 1959 ఆగస్టు 14 వ తేదీ శుక్రవారం జరిగిన సందర్భమున డైరెక్టర్ల బోర్డు ఛేర్మన్, చల్లపల్లి రాజా, శ్రీ ఎస్. ఆర్. పై శివరామప్రసాద్ బహదూర్ గారు ఇచ్చినఉపన్యాసము.

సుహృదయులారా,

మన డైరెక్టర్ల బోర్డులో గత యేడాది నేరి, తమ యొక్క కీలక నిలువగోరుచున్న శ్రీ మద్ది సుదర్శనము గారికి మీ అందరి తరఫున హృదయపూర్వక మైన స్వాగతం చెప్పడం నా ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాను.

1958 లెఖలు, రిపోర్టు, యీ యేడు మనము సాధించిన కార్యముల గూర్చి వివరించును మన కంపెనీ యీ సాలున పొందుపరచిన పనితీరేమిటి మీకు వివరించేముందు, నేను కొన్ని ముఖ్య విషయాల గూర్చి చెప్పదలుస్తాను

గతసాలు మనకు మిక్కిలి శ్రమలతో కూడిన సంవత్సరము ప్రభుత్వము అనులంపర్చిన ఆస్తుల ఆగుపు బడికనుబట్టి మనము సాధారణముగా ఇచ్చే భీమారక్షణను పరిమితం చేసినది. ఇందువలన మన ప్రీమియము రాబడి తగ్గుటకు కారణమైనది. వ్యాపారములో పోటీకూడా ఏ మాత్రం అడ్డంలేకుండా పెరిగిపోతున్నది పౌరకనియమావళిలోని వివిధనియమములు పరిశ్రమకు విఘాతమైన సహాయము చేయుటకు బదులు, పరిపాలనావిధానమును పెంపకముచేసికొని చిక్కులను ముందుకు తెచ్చినవి. పరిపాలనా ఖర్చులు సర్వత్రా పెరిగినవి. ఇన్ని గడ్డు సమస్యలున్నా, మనకంపెనీ అతి పాలుపడ, అన్ని రంగాలలో అభివృద్ధి చూపియున్నదని మీకు తెలిసికొనుటకు మిక్కిలి సంతసిస్తాను.

ఈ యేడు మొదట, మన సంస్థను బొంబాయి, మరి యితర ప్రదేశాలలోను, విస్తరింపచేయ చూసుకొంటిమి బొంబాయిలో మన కంపెనీ డివిజనల్ ఆఫీసును, అహమ్మదాబాదు, రాజకోట, సూరత్ లలో బ్రాంచి ఆఫీసులను ప్రారంభించితిమి. ఖమ్మం పెటు, బెంగుళూరు, చిత్తూరులలోకూడా మన కంపెనీ బ్రాంచీలు తెలపబడినవి. మన కంపెనీ అభివృద్ధి కార్యక్రమము కలవనుంచి భవిష్యత్తులో సచ్చినవని మీకు తెలిసికొన సంతోషింతురు, అచిర కాలములోనే, యిది లాభకరమైనవి కాగలదు.

ప్రమాదరహితమైనవి అనుకొన్ని యేండ్లుగా అనులంలో వుంటున్నవి. ప్రమాదబాధ్యత సహించేందుకు ముందు సామ్యత తీసికొనే యేర్పాటుతప్ప, మరే యేర్పాటుకూడా లాభకరముగా ఋజువుకాలేదు. దీనిమీద ఇరు పక్షంలో పారిశ్రామికాభివృద్ధి పూనిపోతూన్నందున, జనరల్ ఇన్సురెన్సుకు మంచి అభివృద్ధి నిచ్చియుండ కానీ ఈ అభివృద్ధి ఇన్సూరెన్సుకంపెనీల ప్రమాదరహితపై ఆధారపడి యుండెడు అందుచేత, దేశములోని పెద్ద కంపెనీలంతా, చిన్న కంపెనీలకు మార్గదర్శకులు కావడము తమ కర్తవ్యముగా భావించవలెను. ఇట్లు చేయుటకు వారు కొంత త్యాగముకూడా చేయవలసి యుండును. వ్యాపారాభివృద్ధి మనసులో వుంచుకొని, పెద్దకంపెనీలు

చిట్ టెండరు నోటీసు

కింద పేర్కొన్న పనులకు టెండర్లు, ఆంధ్రప్రదేశ్ స్టేటు కార్పు ఆఫీసుగా, కాకినాడ గారిచే, 4-9-1959 తేదీ సాయంకాలము 3 గంటల్లో వరకు, యీ దినము మధ్యాహ్నించిన పనులకు తీసికొనబడును - టెండరు డాక్యుమెంట్లను దరఖాస్తుపై యీ దినము మధ్యాహ్నించిన పైకము చెల్లించి 10-8-59 నుండి 3-9-59 వరకు ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

పనిపేరు	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు, అమ్మకపు పన్నుతో సహా	ఎర్నెస్టు మనీ డిపాజిట్
1. కాకినాడ రేవులో డ్రైడాక్ పిల్లరులున్న కాప్పు మరమత్తులు.	రూ. 11. 22 పన్నెండు రూ. లు ఇరువది రెండు పయా పైసలు.	రూ 450/
2. మచిలీపట్నం రేవులో పడ్డు ఊడ కట్టుట.	రూ. 13. 24 పన్నెండు రూ. లు ఇరువది నాలుగు పయా పైసలు	రూ 550
3. కృష్ణపట్నం రేవులో ట్రాన్సిట్ షెడ్ కట్టుట	రూ. 13 24 పన్నెండు రూ. లు ఇరువది నాలుగు పయా పైసలు	రూ. 1550

స్టేటు కార్పు ఆఫీసు, కాకినాడ. } (సం) ఎల్. టి. దొట్టి, స్టేటు కార్పు ఆఫీసరు.

రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య ఉత్సవాల కోలాహలం

దేశంకోసం అసువు లర్పించిన యోధులకు ప్రజల శ్రద్ధాంజలి

రాష్ట్రవ్యాప్తంగా నిన్న భారత స్వాతంత్ర్య ద్వాదశ వార్షికోత్సవాలు వైభవంగా జరిగాయి. ఊరూరా, వాడవాడలా ప్రజలు ఉత్సాహంతో వేడుకలు జరుపుకొని, అమర జీవులైన స్వాతంత్ర్యయోధులకు అంజలి ఘటించారు. నాయకులు బహిరంగసభలలో ప్రజలకు హితోపదేశాలు చెప్పారు. వేలాది బాలబాలికలు ఊరేగింపులలో పాల్గొన్నారు.

ఏలూరు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున జిల్లాకేంద్రమైన ఏలూరు నగరంలో జాతీయ పతాకావిష్కరణం చేశారు. రిజర్వుపోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ రంగారావు గారి నాయకత్వాన పైనికదళం వందనం సమర్పించారు. క్రీయతులు వీరమాత నేని పాకటనారాయణ, కొంగలి కృష్ణా పతాకం, మూల్పూరు రంగయ్య మూగంటి కాపిరీడుగార్లు ఉపన్యసించారు. మధ్యాహ్నం ఉన్నతపాఠశాల మైదానంలో ఏలూరు విద్యార్థుల క్రీడల సంఘంవారు 3 జిల్లాలకు చెందిన బృందాలకు పంతులుగారు కళాశాల, ఉన్నత పాఠశాలల కాలిరి మధ్య ఆటలపోటీలు జరిగి బహుమతులు ఇచ్చారు. పోలీసువారు దీపికలవిన్యాసం చేశారు. రాత్రి కళాశాల రంగస్థలంలో జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ అడిదాల నారాయణ రెడ్డిగారి అధ్యక్షతన సైన్సు సభ జరిగింది. మునసబుపేట, కాలువగట్టు, పురపాలక సంఘ కార్యాలయం, తదితర సంస్థలలోనూ ఉత్సవాలు జరిగాయి.

తిరుపతిలో

విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికార అనధికార ప్రముఖుల సంగీత వాద్యాలతో పురవీధులలో ఊరేగింపు జరిగింది. శ్రీ పి. గోపాలరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పతాక అభ్యుదయ సభ నిర్వహించారు. డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. కొండారెడ్డి విద్యార్థి సైనికులవందనం స్వీకరించారు. క్రీయతులు బూదూరు రామానుజాల రెడ్డి, ఎస్. సుబ్రహ్మణ్యం మొదలైనవారు ఉపన్యసించారు. పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ ఎం. సుందర రాజన్ ఉత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. బాలబాలికలు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

రేణిగుంటలో

పంచాయతీ కార్యాలయ భవనంపై అధ్యక్షులు శ్రీ ఆర్. పురుషోత్తమన్ జాతీయ జెండా ఎగురవేశారు. శ్రీ టి. కన్నయ్య, పంచాయతీ ఉద్యోగులకు సూచనలు పంచిపెట్టారు. క్రీయతులు ఆర్. భాదర్ బాషా, కె. శ్రీనివాసులు నాయుడు, ఎం ఎస్. రెంగయ్యశెట్టి, జి. ఎం. భాదర్ మొహిద్దీన్, వి. ఎం. ఇబ్రాహీమ్ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ కె. రామిరెడ్డి పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

పింగోలు

స్వాతంత్ర్యోత్సవం సందర్భంగా స్థానిక వాగులపంథు కార్యాలయంలో పతాకోత్సవం శ్రీ కె. భూషణరావు పతాకోత్సవం చేశారు. పథకు శ్రీ ఎస్. బాలకోటయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. రంగారావు వందనసమర్పణ చేశారు.

కాకినాడ కాకినాడ ఉద్యోగులసంఘం ఆధ్వర్యాన జరిగిన స్వాతంత్ర్యోత్సవ సభలో సబ్ కలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ పతాకోత్సవం చేశారు. శ్రీ కె. వి. సుబ్బారావు వందనసమర్పణ చేశారు.

విజయవాడ

విజయవాడ కాళేశ్వరరావు మార్కెటులోని శ్రీ సత్యనారాయణ స్వామి కూరగాయల చిల్లర వర్తకుల సంఘము తరఫున స్వాతంత్ర్య దినోత్సవము జరుగుపడింది. మున్సిపలు హైస్కూలు ఆంధ్రాల దివీజాయా శ్రీ కొండా ప్రతిజ్ఞావళి చదివారు. ఈ సందర్భములో మార్కెటులోని ప్రజలకు వందదారం మిఠాయి పండ్లుపంచి పెట్టారు. మనదేశ స్వాతంత్ర్యమును కూర్చి ఆంధ్రరాష్ట్రమును కోరకు ప్రాణమును పోగొట్టుకున్న పొట్టి శ్రీరాములవారి త్యాగమును స్మరించి నైర్మల్యము కూట్లాడినారు.

డాక్టర్ దంపతుల దుర్మరణం

హైద్రాబాదులో విషాద సంఘటన

హైదరాబాదు, ఆగస్టు 16 ఉస్మానియా ఆస్పత్రిలో హౌస్ సర్జన్‌గా ఉన్న డాక్టర్ అడివిరెడ్డి ఆయనభార్య నిన్న రాత్రి వారిగృహంలో అనుమానాస్పద మైన పరిస్థితులలో మృతి చెందారు. ఉధియుల గొంతుకలు ఉత్తరించి ఉన్నవి. డాక్టర్ అడివిరెడ్డి వయసు 25 సంవత్సరాలు. ఆయన భార్యవయస్సు 18 ఏళ్ళు. నిన్న రాత్రి 11 గంటల ప్రాంతంలో ఒక నౌకరు డాక్టర్ గదితలుపు తట్టాడు. లోపల గడియ బిగించి ఉన్నది. ఆతడు ఎన్నిసార్లు పిలిచినా లోపలనుంచి సమాధానం లేదు. దానితో ఆనౌకరు డాక్టర్ బంధువులకు పోలీసులకు సమాచారం తెలియజేశాడు.

పోలీసులు వెంటనే అక్కడికి వచ్చి, తలుపులు ఉత్తరలేత్తి తెరిచి లోనికి వెళ్ళారు. వారిలో రక్తం మరుగులో ఉన్నవి.

శవ పరీక్ష జరిపిన తరువాత పోలీసులు ఆధారాలను పెటి అపరాధాంశం బంధువులకు అప్పగించారు.

ఇటీవల డాక్టర్ సు బ్రహ్మణ్యేశ్వర్ ఉత్తర్వు జారీఅయినది

ఆంధ్ర బ్యాంకు డివిడెండ్ల ప్రకటన

ముదరాబాదు, ఆగస్టు 16 : 1959 జూన్ 30 వ తేదీతో అంతమైన 6 నెలలకు సూటికి రు 7 (పన్ను విధించబడిన) డివిడెండు ను ఆంధ్రబ్యాంకు డైరెక్టర్లు ప్రకటించారు. కిందటి సంవత్సరం జూన్ 30 వ తేదీతో అంతమైన 6 నెలలకూ పన్ను విధించడానికి వీలులేని డివిడెండు సూటికి రు 6 ప్రకటించారు.

శ్రీ వి. నరసయ్య మృతి

గుంటూరు, ఆగస్టు 15 : ఏజీ సేజ్ స్టేట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణచేసిన శ్రీ వి. నరసయ్య పంతులు కిందటి నెల 28 వ తేదీన మరణించారు. వారు 77 సంవత్సరాల వయస్సుడైన ఉద్యోగిగా పేరుపొందారు. గుంటూరులో సువ్వ సంఘాన్ని ఏర్పాటుచేసి ఇంతవరకూ అధ్యక్షులుగా ఉంటూవచ్చారు. వీరిభార్య, ఒక ఒక కుమారుడూ కూడా ఇటీవలే మరణించారు.

ప్రదర్శనలు జరిగాయి

ఉదయం సర్ కట్టమంచి రామలింగారెడ్డి కళాశాల భవనంపై వీరమాత నేని పంకటనారాయణ, స్థానిక కాంగ్రెసు కార్యాలయంవద్ద జాతీ మూల్పూరు రంగయ్య పురపాలక సంఘ భవనంపైన శ్రీ దాసరి వాసంకట్రావుగార్లు జాతీయ పతాకావిష్కరణం చేశారు.

ఈ పట్టణంలోని హిందీ విశారద భవనంలో కుమారి హేమలత వందనం ఎగురవేశారు. శ్రీ బయ్యిన రంగారావు జాతీయగీతం గానంచేశారు. శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ అహమ్మద్ ప్రార్థనగీతం పాడారు. క్రీయతులు వి. రంగారావు, కె. భాస్కరరావు, డి. సూర్యనారాయణమూర్తి, ఎం రామస్వామి ప్రసంగించారు. శ్రీ రాజేశ్వరశర్మ వందన సమర్పణం చేశారు.

(స్వ. వి.)

రాజమండ్రి

భారతస్వాతంత్ర్య 12 వ వార్షికోత్సవములు రాజమండ్రి నగరంలో వివిధ సంఘాలవారిచే జరుపబడినవి. పురపాలక సంఘ కార్యాలయ భవనం పైనను, గౌతమీ జీవకార్యాలయ సంఘంలోనూ, గోదావరి కలప వర్తక సంఘంలోనూ, పురపాలక సంఘస్థాయులు శ్రీ బద్దు సత్యానందం జాతీయ పతాకారోహణోత్సవం జరిపారు. పురపాలకసంఘ ప్రాథమిక పాఠశాలలో ఆయా వార్డుల కౌన్సిలరు పతాకోత్సవం జరిపారు. జాతీయ ప్రాథమికోన్నత పాఠశాలవద్ద శ్రీ కాకర్ల రామయ్య పతాకోత్సవం చేశారు. రాజమండ్రి వాణిజ్యమండలివద్ద అధ్యక్షులు శ్రీ కొత్త రామమోహనరావు జాతీయ జెండా ఎగురవేశారు. లెంచి కొమ్మవద్ద అధ్యక్షులు శ్రీ కాగబోయిన శేషగిరిరావు జరిపారు. ప్రభుత్వ కార్యాలయాలపై ఆయా ముఖ్య అధికారులు పతాకోత్సవం జరిపి, విప్రములై వందనంచేశారు. పురపాలక సంఘ కార్యాలయంవద్ద జాతిచిహ్నం అయిన పతాక ప్రతిష్ఠ నిలబెట్టుట భారతీయులందరివిధి అని శ్రీముంచిరాజా పండ్రశేఖరం ఉద్ఘాటించగా ప్రసంగించారు. కళాశాల ఆడితీలలో శ్రీ చంద్రశేఖరం, శ్రీ పసం కాకేశ్వరరావు, శ్రీ కుసుమ కామన్న గార్లు దైనందిన జీవితంలో గాంధీ ప్రబోధి బృందికి దోహదపడే నీతిపాయి పెంపొందిస్తూ స్వతంత్ర భారత పౌరులమైన మనం ఎదరించి, మన దేశప్రతిష్ఠ ఇనుమడింపజేయాలని ప్రసంగించారు.

రెండవ వార్డులో స్వర్గీయ దూడి వీరాస్వామిరెడ్డి కీలా ప్రతిమ ఆవిష్కరణోత్సవం శ్రీ బద్దు సత్యానందం జరిపారు. డాక్టర్ కె యల్ నరసింహారావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు మామిడి అప్పారావు, తేతలి లక్ష్మీనారాయణరెడ్డి (గా సభ పభ్యుడు), పలుమూరి పోతిరాజు, మద్దూరి శివరామకృష్ణయ్య, తేరి ముత్యాలరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. లింగంపేట యువజనసంఘం కమ్యునిస్టు పార్టీల ఆధ్వర్యాన జరిగిన పతాకోత్సవం శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి జరిపారు. శ్రీ పీలూరి మూర్తిరావు, శ్రీ లోలుగు లక్ష్మణరావు ప్రసంగించారు. యు ఎల్ పి. ఎం మధ్యమిక పాఠశాలలో శ్రీ మామిడి అప్పారావు (పటణ కాంగ్రెసు అధ్యక్షులు) జాతీయ పతాకారోహణ జరిపారు. రెండు రెండు కె విజయగర్నిం (అ భా. కాం. సంఘ సభ్యులు) ప్రసంగించారు (స్వ. వి)

భీమవరంలో

పౌరాణిక గంగమ్మ సంస్కృతి మధ్యమిక పాఠశాలలో శ్రీ ఎస్ శేషగిరిరావు అధ్యక్షతన ఉత్సవం జరిగింది. శ్రీ వి. పంచభ్రాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పథకు క్రీయతులు ఎం ఎస్. శాస్త్రి, ఇ కృష్ణయూర్తి, పి. సత్యనారాయణ మొదలైన పురప్రముఖులు వచ్చారు. క్రీయతులు వి. అచ్యుతరామరాజు, కె త్రిరామమూర్తి ప్రసంగించారు. శ్రీ వి. మాణిక్యరావు వందనసమర్పణం చేశారు. కళాశాల ఆవరణలో ప్రధానాధ్యాపకుడు శ్రీ ఇ లక్ష్మీనారాయణ పతాకోత్సవం జరిపారు. శ్రీ ఎస్. ఎల్ నరసింహం ప్రభృతులు మాట్లాడారు. విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ రామప్రసాదం వందనసమర్పణం చేశారు. భారత్ ట్యూటోరియల్ కళాశాలలో శ్రీ ఎస్. సుబ్బేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. డాక్టర్ పి. దేవపతిరాజు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ పి. అప్పయ్యశాస్త్రి ప్రసంగించారు. జాతీయ సంఘం కార్యాలయంలో శ్రీ వి. అంగాశ్రాజు

రెండు ఎగురవేశారు పత్యులు, స్వాతంత్ర్యయోధులకు జోహార్లు అర్పించారు. శ్రీ పురిశెట్టి శ్రీరామమూర్తి, శ్రీ మూలపల్లి కాకమ్యుగారల విద్యుత్ మిల్లు ఆవరణలో పీడలకు అన్నదానం జరిగింది. మునసబుపేట, కాలువగట్టు, పురపాలక సంఘ కార్యాలయం, తదితర సంస్థలలోనూ ఉత్సవాలు జరిగాయి.

తిరుపతిలో

విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికార అనధికార ప్రముఖుల సంగీత వాద్యాలతో పురవీధులలో ఊరేగింపు జరిగింది. శ్రీ పి. గోపాలరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పథకు అభ్యుదయ సభ నిర్వహించారు. డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. కొండారెడ్డి విద్యార్థి సైనికులవందనం స్వీకరించారు. క్రీయతులు బూదూరు రామానుజాల రెడ్డి, ఎస్. సుబ్రహ్మణ్యం మొదలైనవారు ఉపన్యసించారు. పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ ఎం. సుందరరాజన్ ఉత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. బాలబాలికలు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

మీ పిల్లలు జలుబుగా నుండుటకు తియ్యని టానిక్

జి ప్లా

బాలామృతం మరియు గ్రేప్ వాటర్



చాంపియన్ (రాకెట్)

కారకాలు, అలంకరణగా, మెరవడం మరుతూనే పెన్. ప్రాయము నిరుగెత్తింది గ్రహ యువిస్తుంది. చాంపియన్ పెన్ ఇది కచ్చితమైన అధునాతన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించబడినది ప్రాయమును గ్రహచేయుటలో అత్యుత్కరంగా వుంటుంది. అనేక విధమైన సమూహాలలోను రంగులలోను అందరికీ అవసరమైన ధరకు దొరుకుతున్నది.

సికార్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

కారకాలు కాకుండా నిర్మించిన కొత్త కారు కూడా.



త్వరితంగా నివారించ బడినది గొంతు నొప్పి రొమ్ము పడిశెము దగ్గులు, జలుబులు, గొంతు మరియు గుండె బిళ్లలకు పెప్సులో త్వరితంగా నివారణ తుగును. పెప్సును ఉపయోగించి, నొప్పిని నివారించి క్రియలను నిర్మూలించే దగ్గును అదుపుపర్చ - అందరికీ సులభంగా అందుబాటు అమ్మబడును.

పెప్సు
గొంతు మరియు
గుండె బిళ్లలు
తుంటం వ్యాపారం
అందరి వద్దనూ
దొరకును

పి ఇ ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

FPY-56-TEL

పోర్ట ఏజంట్లు దాదా & కంపెనీ, 86, సైదప్పనాయక్ వీధి, మద్రాసు-8

ఓ హో! ఆ మనిషా!

అతను పుట్టి బానికి నిర్దేశం. ఎప్పుడూ అవసరంగా అలారం గొలుపుకు లాగడమే అతని పని బానివలన కనతోటి ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందిని అతను అర్థంచేయడు. బానివలన ప్రతియొక్కరి కార్యక్రమం తగ్గుతుందనీ, ఇతర బస్సు అగిపోయి మీకూ, రైల్వేలకు అందుకూలంగా నష్టంకలిగినా అతనికి పట్టదు. బిజ్ఞలైన మీరు అతనా పని చేయడాన్ని సహించరేరు.

అతనిని పట్టుకొనడంలో మాకు తోడ్పడండి

దుర్వినియోగమునకు జరిమానా
అలారం గొలుపును దుర్వినియోగం చేయు వారికి ఇబ్బందు కారంటు లేకుండా అరెస్టు చేయవచ్చును అట్టి సందర్భములో రు 250 వ వరకు జరిమానా, లేక మూడునెలల కారాగార శిక్ష, లేక రెండూ విధించవచ్చును.

అందోళనకరమైన వాస్తవం!
అలారం గొలుపు దుర్వినియోగం చేయబడుతున్న సందర్భాలు నానాటికీ పెరుగుతున్నాయి 1957-58 సంవత్సరంలో మొత్తం 5742 సార్లు గొలుపు లాగబడగా 4544 సందర్భాలలో లాగిన వ్యక్తులు దొరకలేదు 1958-59 సంవత్సరంలో 6296 సార్లు గొలుపు లాగబడడం అందులో 4664 సందర్భాలలో నేరస్థులు అదృశ్యమవడం జరిగింది. ఇది నిజంగా అందోళనకరమైన విషయం!

అత్యవసర పరిస్థితికే అలారం గొలుపు . . తప్పనిసరి అయితేనే దానిని లాగండి

అగ్నేయ రైల్వే

కాలెండరు

ఆకర్షణీయమైన వర్ణాలలో అత్యుత్తమ కాలెండర్లను ఆర్డర్లు ఇచ్చి చేయుటకు కమీషన్‌పై ఏజెంట్లు కావలెను వివరాలకు పంపుతాము వివరాలకు వ్రాయండి:
Ananta Art Calendar Mfg Co
P B No 255, Madras-1

బి.ఓ.ఎ.సి.



కామెట్ విమానాలలో టూరిస్టు క్లాస్‌లో అతివేగముగాను తక్కువ ఖర్చుతోను

కొలంబో
సింగపూర్
రంగూన్
బేంకాక్
హాంగ్‌కాంగ్
టోకియో లకు

ప్రయాణంచేయండి

బి. ఓ. ఎ. సి. వేళ పిలుపుకంటికన్న మీ స్థానిక ట్రావెల్ ఏజెంటుకోగాని లేక కొలంబో, తిర్పీ కంపెనీ, మద్రాసులోనున్న బి.ఓ.ఎ.సి. ఆఫీసుకోగాని సంప్రదించండి

ప్రపంచమంతటా బి ఓ ఎ సి.
B·O·A·C
మీ యెడల మంచి శ్రద్ధ వహించును

బ్రిటిష్ ఓవర్‌సీస్ ఏర్‌వేస్ కార్పొరేషన్

కాల్గేట్ టూత్ బ్రష్
మీ దంతములను ఎక్కువ శుభ్రపరుచునట్లుగా శక్తివంతముగా తయారైనది!

TB/G/15 T

మంచి ఆరోగ్యమునందు ప్రీతిగలవారు, ఎల్లప్పుడూ లైఫ్‌బాయ్‌తో స్నానముచేయుదురు

గృహమంతా దుమ్మెంతుంటే కాకంతకూ-పిల్లలూ, పెద్దవారు గాని-మనోల్లాసంగా వుండవలే నిజంగా ఆనందమయమైన గృహము ఆరోగ్యకరంగా వుండితీ మనోల్లాసము కలుగవలెను ఎలాగైనా, మనకి ఆరోగ్యానికి నిజమైనప్రమాదము మనపెంక జాగ్రత్తగా మన్నప్పటికీ మురికిగుండి తప్పించుకోలేము - మురికిగా వ్యాపారక క్రిములనుండును లైఫ్‌బాయ్ సబ్బు మురికిగుండకి అక్రిములను తరిగివేసి మీ ఆరోగ్యమును కాపాడును.

ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానముచేసి మురికిలోని క్రిముల బారినుండి మీ ఆరోగ్యమును కాపాడుకోండి. అది మిమ్మలను ఎంతోహాయిగా వుంచును!

LIF 3-XBB TL

కొంకాణిలోని హిందుస్థాన్ లీవర్ లి., వారిచే తయారు చేయబడినది.

స్వర్ణముఖి-
ఏడుగురు మరుగుజ్జులు

అనగా అనగా ఒక రాజు, ఆ రాజుకు ఒక కూతురు. ఆమె స్వర్ణమంత అందంగా ఉండేది. అందువల్ల ఆమెకు స్వర్ణముఖి అని పేరుపెట్టారు.

రాజు భార్య చనిపోయింది. ఆయన మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. కొత్త రాణికి మహాగర్వం. ఒక రోజున మాయ అద్దం' వద్దకు వెళ్లి "ఈ రాజ్యంలో కెల్లా అందకత్తె ఎవరు? చెప్పు" అని ఆమె అడిగింది. "స్వర్ణముఖి" అని వెంటనే అద్దం సమాధానం చెప్పింది.

రాణికి కోపంవచ్చింది. ఒక భటుణ్ణి పిలిచి, "స్వర్ణముఖిని" చంపివేయమంది వాడు రాజకూతురిని తీసుకవెళ్లి ఒక అడవిలో వదిలిపెట్టి వచ్చాడు.

ఆ అడవిలో ఏడుగురు మరుగుజ్జులు ఉన్నారు వాళ్లు స్వర్ణముఖిని చూచి జాలిపొంది ఆమెను కాపాడుతూ వచ్చారు.

రాణి తిరిగి మాయ అద్దాన్ని చూచి "ఈ రాజ్యంలో కెల్లా అందకత్తె ఎవరు? చెప్పు" అని అడిగింది. "స్వర్ణముఖి" అని వెనుకటి సమాధానమే వచ్చింది.

రాణికి అంతులేని కోపం వచ్చింది విషంతో కలిసిన ఒక రేగుపండును తయారుచేసి, ఆమె ఒక మునలవ్య వేషంతో అడవికి పోయింది. ఆ రేగుపండును స్వర్ణముఖికి ఇచ్చింది స్వర్ణముఖి ఆ పండును తిని క్రిందపడి చనిపోయింది

తరువాత ఏడుగురు మరుగుజ్జులు చనిపోయిన ఆ రాజు కూతురిని ఒక గాజుపెట్టెలో పడుకోపెట్టారు

కొంతకాలం అయిన తరువాత ఒక రాజకుమారుడు అడవిలో వేటాడుతు అక్కడికి వచ్చాడు. స్వర్ణముఖిని చూచి ఆమెను మోహించాడు. "తమెను బ్రతికించే కిటుకు నాకు తెలుసు" అని ఒక ధన్వా ప్యారిస్ మిఠాయిలు ఆమె ఎదుట పెట్టాడు. స్వర్ణముఖి నెమ్మదిగా కళ్లుతెరిచింది లేచి కూర్చుంది. ప్యారిస్ మిఠాయిలంటే ఎవరికి ప్రాణం లేదిరాదు?

నీతి. మీకు ప్రియమైన వారిలో ఎవరో ఒకరికి ప్యారిస్ మిఠాయిలంటే ప్రాణం

ప్యారిస్ మిఠాయిలు ఎంతో రుచిగా ఉంటాయి. పరిశుద్ధమైనవి. పుష్టికరం కూడ. అవి విడిగాగాని రు 1.75 నుంచి రు 5/- వరకు అందమైన పెట్టెలలోగాని అమ్మిస్తాయి.

తయారీ : [illegible]

ప్రకటన

18 వ తేదీ మంగళవారం శ్రావణ పూర్ణిమ అగుటచే మా కార్యాలయమునకు సెలవు. 19 వ తేదీ బుధవారం పత్రిక వెలువడదు.

మే నేజరు.

గంటల పంచాంగం

విశ్వావసు సం॥ శ్రావణ శు॥ పూర్ణిమ 1959 సం॥ ఆగస్టు 18 మంగళవారం
సూర్యోదయం 18 30 సూర్యాస్తమయం 15-35
వర్జ్యం 7-18 ల 9-35 వు.
శు॥ ప్రతిపత్తు ఆగస్టు 19 బుధవారం
సూ॥ ప్రతిపత్తు 17-22 కి తి శా 8-24
వర్జ్యం 10-37 ల 12 18 వు.

ఆంధ్రపత్రిక

ఒక్కటి మొదలు మొదటిది
సకల శుభప్రదమగు దీని మకరందము కలిగి శా
కాంబరి మరి పేరుగలది
మకరందము మనకుగల మకరము శ్రేష్ఠమౌ
(మహాకవిదండి)

విశ్వావసు సం॥ శ్రావణ శు॥ పూర్ణిమ
మంగళ వారం

పునః పరిశీలన

దేశం మరొక స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకున్నది. ప్రతి జాతి తన అమూల్య స్వాతంత్ర్యాన్ని శ్రాణ ప్రదంగా పరిగణిస్తుం దనడంలో సందేహం లేదు, ఈ విషయంలో భారత జాతి కూడా ఏ ఇతర జాతికీ తీసిపోదు. కష్టార్జితమైన స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోవడంలో భారతీయులు ఏ పరిస్థితులలోనూ ఎంతటి త్యాగాలకైనా వెనుకాడియరు. ఇందులో అనుమానాలకు ఆస్కారమే లేదు.

భారత రాజధానిలో ఎర్రకోటపై స్వాతంత్ర్యోత్సవం రోజున జరిగిన ప్రసంగ ప్రసారాలు ప్రధాని నెహ్రూ, ఆంధ్ర రాజధానిలో సైనికాధిపుల వందనం స్వీకరిస్తూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఉత్సవాలు భారతజాతి తమ కర్తవ్యాల విషయమై ఒకేవిధంగా ప్రబోధించారు. జాతీయ సమైక్యతా పరిరక్షణ, దారిద్ర్య నిర్మూలనద్వారా ప్రజాబాహుళ్యాన్ని సముద్ధరించాలనీ, శాంతి విశ్వవ్యాప్తివృద్ధికి పరస్పర సహకారంతో నిరంతర కృషి సాగించాలనీ అగ్రనాయకులిద్దరూ హితవు చెప్పారు. వారి హితవచనాలలో పున్న పరమార్థాన్నిగాని, చిత్తశుద్ధినిగాని ఎవరూ శంకించలేరు.

స్వతంత్ర భారతావనిలో సాగించే అభ్యుదయ యాత్ర అనంతమైనది. తొలుత అనంతయాత్రలో బాలిష్ఠమన్నాయం సంవత్సరాల కాలం బహు స్వల్పమైనదని అంగీకరించక తప్పదు. సాధించవలసిన భవిష్యదభివృద్ధిగమ్యాన్ని చూసినా ఎంత సత్వంకల్పంతో పనిచేసినప్పటికీ పన్నాండేళ్లలో సాధించగలిగిన అభివృద్ధి కూడా అంత గణనీయమైనదిగా కనుపించకపోవచ్చు. కనకనన్నాణ కక్షలో మా జాతీయాభివృద్ధి సాధనకు స్వతంత్ర భారతదేశం చక్కనదారైనా కృషి చేసింది; కార్యక్షమమైన నాయకులు అధ్వర్యాన నవ భారత నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేయగలిగిన మాట వాస్తవం. ఆ పునాదులపై చేపట్టవలసిన భవిష్యస్వరూపస్వభావాల విషయంలోనే కేవలవ్యాప్తంగా కొంతవరకు అస్పష్టి తత్వం గోచరిస్తున్నది.

భారతజాతి అతి ప్రాచీనమైన సంస్కృతి, ఒక శిష్ట సంప్రదాయంపున్న జనసమూహం. ఈ సంస్కృతి సంప్రదాయాల కారణంగానే భారతదేశం ప్రపంచ చరిత్రలో గౌరవప్రదమైన ఒక స్థానాన్ని ఆక్రమించగలిగింది. అనేక శతాబ్దాల పాటు పారతంత్ర్యంలో పున్నప్పటికీ మన శిష్ట సంప్రదాయాలు గాని, సంస్కృతిగాని చెక్కుచెదరలేదు, కాని నేటి పరిస్థితి వేరుగా గోచరిస్తున్నది. స్వాతంత్ర్య సముపార్జనానంతరం భారతీయ సంస్కృతీ సంప్రదాయాల పరిపోషణ సంతృప్తికరంగా వుండగలదని ఆశించినవారికి కొంత ఆశాభంగం కలుగక తప్పడం లేదు. వ్యక్తిగత వ్యాపార రంగంలో ప్రభుత్వం ఆరోజు కారోజు అధికప్రమేయం కల్పించుకోవడం, తరతరాలనుంచీ వస్తున్న దేశవ్యవహార వ్యవస్థ స్వరూపస్వభావాలనే మార్చివేయాలని సంకల్పించుండడం-నేటి అస్థిరతత్వానికీ, ఆశాభంగానికి ముఖ్యకారణాలు ఇవి సహజసిద్ధమైన సంప్రదాయాలకు పూర్తిగా విరుద్ధమైన విధానాలు. వీటి ఆచరణపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యతకంగా వేగిరపడుతున్నవని ఇదివరలో అనేకసార్లు విమర్శించివున్నాము. పన్నాండవ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకుని పదమూడవ ఏడులో అడుగిడిన ఈ సందర్భంలో కూడా అదే హెచ్చరిక చేయవలసివస్తున్నది.

సమష్టి వ్యవసాయ విధానంలో నిరంకుశ వానపలే పొడగడుతున్నవి గాని సజాతీయత ఎక్కడా గోచరించదు. దాన్ని బలవంతాన కర్షకులపై ప్రయోగించడమే సంభవిస్తే జాతీయ ఆర్థిక మనుగడకు వెన్నుముకగా వ్యవసాయ వ్యవస్థ తారుమారైపోతుంది. అప్పుడు అధికాహారోత్పత్తి జరుగదు సరికదా అసలు మామూలు ఉత్పత్తికే ముప్పు ఏర్పడుతుంది. సమస్త సదుపాయాలు కలిగించి అధికోత్పత్తికి రైతులు పూనుకునేట్లు చేయాలి, అంతేగాని, అసంగతమైన పద్ధతులు అనుసరించి వారిని లేనిపోని భయాందోళనలకు గురిచేయడం గాని, తికమక పెట్టడంగాని అనుచితమనిపించుకుంటుంది. అందుచేత వ్యవసాయ వ్యవస్థకరణల విషయమై ప్రభుత్వం తన విధానాలను ఎంత త్వరగా పునఃపరిశీలన చేసుకుంటే జాతికి అంత శ్రేయస్కరం. ప్రజలు ఈవిధమైన సంస్కరణలకు ఎన్నడూ కోరలేదనే విషయం మాలకులు విస్మరించకూడదు.

ఎర్రాకులంలో సైన్యం కాపలా

కేరళ ప్రభుత్వం కోర్కె

పైకి: పృష్ఠమినన వెళ్లండి

న్యూఢిల్లీ, ఆగస్టు 17: కేరళ ప్రభుత్వం అధ్యర్థనపై, ఎర్రాకులంలోని విల్లింగ్ డన్ ద్వీపంలోనున్న పెట్రోలియం నిలువల కర్మాగారానికి సైనికాధికారులు పహరాకాయడం కర్మాగార్ల శాఖ మంత్రి శ్రీ జి. వి. కృష్ణమాచారి నేడు రాజ్యసభలో చెప్పారు.

పెట్రోలియం నిలువల యాజమాన్యాన్ని బట్టి కాకుండా, జాతి ప్రాధాన్యాన్ని బట్టి, శత్రువుగా నిన్న అంటుకున్న స్వభావాన్ని బట్టి జాతికి కాపాడి రక్షించుకోవలసిన బాధ్యత కేంద్రానిదే అని కాబట్టి కాపుకాయడం, — కర్మాగారం కాదు, కళాశాలల్లోనే నీతి అంటకుండా మరి చేటి కళాశాలల్లో అధ్యాపకులూ, విద్యార్థులూ జాగ్రత్తగా ఇతరుల చెప్పుచేతలకు అనుగుణంగా వ్యవహరించవలసిన పరిస్థితి నిజంగా జాతిపరమైనదే. ఉపాధ్యాయులను ప్రజలు గౌరవించి విద్యాసంస్థల శోభికి పాటుపడుతూ ఉండాలి. ఉపాధ్యాయుల విధులు కలిగించుటకే బదులు వారితో తల్లిదండ్రులు సహకరించాలి ఉపాధ్యాయులకు నిబద్ధతతో కలిగించి, రక్షణతనం టి రాజ్యాంగ విరుద్ధ విధానాలకు బదులు, రాజ్యాంగానికి అనుగుణమైన పద్ధతులకు అవలంబించి వీటిని పెంపొందించే కృషిలో పరోక్షపక్షపాతంగా విజ్ఞప్తి చేస్తున్నాను."

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, కాసపత్యాను శ్రీ జి పరంధామయ్య స్వాగతం చెప్పారు సంగతులను ఆహ్వాన సంఘం కార్యదర్శి డాక్టరు పి. కృష్ణమాచారి వివరించారు. శ్రీ కొండపల్లి వెంకటరావి మాట్లాడుతూ ప్రసంగించిన తరువాత సభ్యులకు శ్రీ పి. సుబ్బరాయయ్య డాక్టరు జాతీయగీతం వినిపించారు. సభ తరువాత విందు జరిగినది.

కెరళ అభివృద్ధికి ఉద్యోగులే కారణం

స్వాతంత్ర్య సందేశంలో డా. బూర్గుల జోహార్లు

తిరువేంద్రం, ఆగస్టు 15. వచ్చే వంత్సరాలలో రాష్ట్రంలో ఎన్నికలు ముగిసిపోవడానికి తరువాత అభివృద్ధిమయిన కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు. స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ఆకాశవాణిలోనుంచి ప్రసంగిస్తూ పేర్కొన్న విషయాలివి.

ఈ ఎన్నికలు సమీపమైన ఒకేసారుగా జరిగేటట్లు అన్ని పక్షాల ప్రజలు, అధికారులతో సహకరిస్తారనటంలో తమకు ఎలాంటి సందేహమూ లేదని వివరించారు.

ఈ స్వల్పకాలంలోను కేరళలో శాంతిభద్రతలను రక్షించటం రాష్ట్రపతి ప్రధాన ధర్మము. తమలోగా రాష్ట్ర వ్యవహారాలకు అవసరమైన ఉన్నత వైదంద పరిపాలన పక్షపాతంగా జరిగేటట్లు చూడటంకూడా రాష్ట్రపతి బాధ్యతే ప్రజాప్రతినిధులు ఎన్నికతంగం పూర్తికావటంతోనే రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరింపబడుతుంది

తమలోగా అభివృద్ధి కార్యక్రమాలు / విరామంగా జరిగేటట్లు చూడాలి ముఖ్యం. రెండవ ప్రణాళికలోని మొదటి రెండు సంవత్సరాలలోను 1958రుంచి 1960 వరకు కేరళ రాష్ట్రంలో జరిగినంత అభివృద్ధి ఒక్క మద్రాసు మినహా మరెక్కడా లేదు. ఇదంతా ఉద్యోగుల కారణం అనకూలాన్ని వినియోగించుకొని ప్రజలకర్థం వారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను, అని డాక్టర్ కామకృష్ణరావు అన్నారు.

పెడ్యూల్డ్ కులాలకు, జాతులకు స్థానాల కేటాయింపు

మరి అయిదేళ్ళు పొడిగించాలని రాష్ట్రప్రభుత్వం సిఫార్సు

హైదరాబాదు, ఆగస్టు 14: రాష్ట్రానికి సభలో షెడ్యూల్డ్ కులాలకు, జాతులకు ప్రత్యేకంగా స్థానాలు కేటాయించే కాలపరిమితి 1960 నుంచి అయిదు సంవత్సరాలపాటు పొడిగించవలసిందిగా రాష్ట్రపతికి సూచించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. రాష్ట్రపతి ఆమోదం పొందితే ఈ సిఫారసు అమలులోకి వస్తుంది.

1959-60 వ సంవత్సరంలో అవసరమైన ఖర్చులకు 2,80,94,000 రూపాయలు గ్రాంటుగా కేంద్రం మంజూరు చేయవలసిందిగా కోరుతూ రాష్ట్రపతికి పంపిన సందేశాన్ని రాష్ట్ర మంత్రి శ్రీ బి. రామకృష్ణారావు ఆగస్టు 12 న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్రం ఈ మొత్తాన్ని రాష్ట్రానికి మంజూరు చేయవలసిందిగా కోరారు.

చెప్పగిరి గ్రామంలో హత్య

ఇద్దరు ముద్దాయిల మరణశిక్ష రద్దు

